# తిరుపతి - చిత్తూరు




## త్వరలో వైసిపి పార్టీ ఖాళీ

**జనసేన నేత కొణిదెల నాగబాబు**



సోమల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

మరో ఆరు నెలలలో వైసిపి పార్టీ రాష్ట్రంలో కనుమరుగవుతుందని జనసేన పార్టీ నేత కొణిదల నాగబాబు అన్నారు. చిత్తూరు జిల్లా మండల కేంద్రమైన సోమలలో జరిగిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు మాత్రమే అయిందని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని అన్నారు. అడవి దొంగ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి త్వరలో జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. రెండు లక్షల కోర్టు ఐదు సంవత్సరాలలో అక్రమంగా సంపాదించారని దుయ్యబట్టారు. ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియా, ఎర్రచందనం మాఫియా, మైన్స్ మాఫియా పెద్దిరెడ్డి చేతల మీద గాని నడిచిందని అన్నారు. అటవీ భూముల ఆక్రమణలో పెద్దిరెడ్డి ఆయన కుటుంబ సభ్యులు జైలు కెల్లడం ఖాయమని జోస్యం చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. జనసేన పార్టీ చిత్తూరు జిల్లాలో బలంగా పోతుందని అందుకు కృషి చేసిన నాయకులను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడ్కో చైర్మన్ అజయ్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కిరణ్ రాయల్, వినుత, తదితరులు పాల్గొన్నారు.

## అన్నను హత్య చేసిన తమ్ముడు అరెస్ట్



కోట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

కోట మండలం జరుగుమల్లి గ్రామంలో అన్న దమ్ముల మధ్య జరిగిన ఘర్షణలో తమ్ముడు మస్తానయ్య అన్న కోటయ్యను హత్య చేశాడు. ఈ కేసులో నిందితుడైన తమ్ముడు మస్తానయ్యను అరెస్టు చేసినట్లు వాకాడు సిఐ హుస్సేన్‌బాషా చెప్పారు. ఆదివారం కోట పోలీసుస్టేషన్‌లో ఆయన విలేఖరులకు వివరాలు వెల్లడించారు. గత నెల 30న జరుగుమల్లి గ్రామంలోని గమళ్లపాలెంలో మస్తానయ్య భార్య బట్టలు ఉతుకుతుండగా ఆ మురికి నీరు అన్న పశువులు కట్టేసిన ప్రాంతంలోకి వచ్చాయని, దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగిందని సీఐ తెలిపారు. దీంతో రోకలి బండతో మస్తానయ్య తన అన్న కోటయ్యను బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. ఆ మేరకు నిందితుడు ఉపయోగించిన రోకలి బండ, కర్రను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# ఎవరు...ఎటు!?.. అంతా సందిగ్ధం !

**-అభ్యర్థులు మార్పుతో ఏం జరగబోతోందో!! -డిప్యూటీ మేయర్ కుర్చీ ఎన్నిక పోరులో గెలుపెవరిదో!!**

**-పోలీసువలయంలో ఎస్వీయూసెనేట్‌హాల్**

తిరుపతికార్పొరేషన్,ఫిబ్రవరి 2ప్రభాతవార్త:

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్‌లో 48మంది కార్పొరేటర్లలో ఎవరు ఏ పార్టీ వైపు మొగ్గుచూపుతారనేది ఆఖరునిమిషంలో అంతా సందిగ్ధంగా మారింది. కౌన్సిల్‌లో గత నాలుగేళ్ళుగా పూర్తిస్థాయిలో వైసిపి 47మంది కార్పొరేటర్ల బలంతో కొనసాగుతున్న విషయం తెలిసిందే. మేయర్‌గా డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్‌గా ముద్రనారాయణ 45మంది కార్పొరేటర్లు వైసిపి వారే పెత్తనం చలాయించారు. ఇప్పుడు ఖాళీఅయిన రెండవ డిప్యూటీ మేయర్ ఎన్నికకు ముందే తిరుపతిలో రాజకీయం అనూహ్యపరిణామాలతో జనాన్ని వెర్రివాళ్ళుగా చేస్తోంది. మరికొన్ని గంటల్లో తిరుపతి నగరపాలకకౌన్సిల్ రెండవ డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనున్న సమయంలో ఏకంగా వైసిపి అభ్యర్థిగా లడ్డూభాస్కర్‌రెడ్డి పేరును ఆదివారం రాత్రి ఆ పార్టీ ఖరారుచేసింది. అప్పటివరకు అభ్యర్థిగా ప్రకటించిన కార్పొరేటర్ శేఖర్‌రెడ్డి కూటమి ఒత్తిళ్ళతో పోటీనుండి తప్పుకున్నారనేది సమాచారం. కానీ కూటమినేతలు ఆయనను ప్రలోభపెట్టి డిప్యూటీ మేయర్‌గా పోటీకి ఖరారుచేశారనే వార్తలు కూడా హాట్‌టాఫిక్‌గా మారింది. అయితే కూటమి నుండి ఎవరనేది రాత్రివరకుస్పష్టత రాలేదు. డిప్యూటీ మేయర్ కుర్చీకోసం పూర్తిస్థాయిలో కౌన్సిల్‌లో మెజార్టీ ఉన్న వైసిపితోబాటు అధికార కూటమిపార్టీ జనసేన ప్రతిష్టాత్మకంగా తీసుకుని డిప్యూటీ మేయర్ స్థానాన్ని కైవశం చేసుకునేందుకు శతవిధాలా ప్రయత్నాలు మొదలుపెట్టింది. సోమవారం ఉదయం 11గంటలకు ఎస్వీయూ సెనేట్‌హాల్‌లో 48మంది కార్పొరేటర్లు కలసి ఒక డిప్యూటీ మేయర్‌ను పరోక్ష ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకోవాల్సి ఉంది. ఇందుకు ప్రభుత్వం నుండి ఆదేశాలు, ఎన్నికల కమిషన్ నుండి ఉత్తర్వులు అందడంతో తిరుపతి జిల్లాకలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జాయింట్‌కలెక్టర్ శుభంబన్సల్ పర్యవేక్షణలో ఎన్నికలను అత్యంత పోలీసుభద్రత నడుమ నిర్వహించనున్నారు. డిప్యూటీ మేయర్ పరోక్ష ఎన్నికలో కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు హాజరై చేతులెత్తే మద్దతు తెలపనున్నారు.కార్పొరేటర్లు, ఇతరులు ఎవరూ కూడా మొబైల్‌ఫోన్లను తీసుకురాకుండా, తమ గుర్తింపు కార్డుతో హాజరుకావాల్సి ఉంది. కాగా తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్‌లో ఒక డిప్యూటీ మేయర్ ఎన్నిక పూర్తి మెజార్టీ ఉన్న వైసిపికి ,ప్రతిష్టకు పోతున్న కూటమిపార్టీలకు నరాలు తెగే ఉత్కంఠతను రేపుతోంది. కాగా ఆదివారం రాత్రి వరకు కూటమి నుండి టిడిపి ఒకేఒక కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ పోటీలో ఉన్నారు. అయితే



కౌన్సిల్‌లో పూర్తిస్థాయిలో 47మంది కార్పొరేటర్లు మెజార్టీ ఉన్న వైసిపి నుండి పదిమంది వరకు గత ఆరునెలల ముందే కూటమి అధికార పార్టీ జనసేన పంచన చేరడంతో ఇప్పుడు ఈ ఎన్నిక రసవత్తరంగా మారింది. నేడు పరోక్షపద్ధతిలో (ఎంపిక చేసిన నేతకు మద్దతుగా బలాన్ని నిరూపిస్తూ చేతులు ఎత్తేవిధానం)ఎవరు ఎవరికి మద్దతు తెలిపి చేతులెత్తనున్నారనేది ,కౌన్సిల్‌లో ఎవరు పాగా వేస్తారనేది అంచనావేయలేకపోతున్నారు. ఇప్పటికే వైసిపి జిల్లా అధ్యక్షుడు కార్పొరేటర్లకు విప్ జారీ చేశారు. ఏడాది పదవీకాలం ఉన్న ఈ డిప్యూటీమేయర్‌కు పక్కచూపులు చూస్తే రాజకీయభవిష్యత్తు ఉండదనేది కూడా కార్పొరేటర్లు అంతర్మథనం. మరీ కూటమినేతలు తమవైపు 20మంది కార్పొరేటర్లు ఉన్నారని సునాయాసంగా డిప్యూటీ మేయర్ కుర్చీ అందుకుంటామని విశ్వాసం మరికొన్ని గంటల్లో తేలిపోనుంది.

## దొంగలు బాబోయ్ దొంగలు!

**సిపిఆర్‌విల్లాలో నాలుగిళ్ళ తాళాలు బద్దలు**

**భారీగా బంగారు ఆభరణాలు చోరీ**



తిరుచానూరు, ఫిబ్రవరి 2ప్రభాతవార్త:

తిరుపతినగరశివార్లలోని తిరూచానూరు పోలీసుస్టేషన్ పరిధిలో దొంగలు బీభత్సం సృష్టించి, సిపిఆర్ విల్లాలో సోలార్‌ఫెన్సింగ్ తొలగించి భారీ చోరీచేసుకెళ్ళారు. ఇటీవల తిరూచానూరు పోలీసుస్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలు హడలెత్తిస్తున్నాయి. శనివారం అర్ధరాత్రి సిపిఆర్ విల్లాలో ఏకంగా వరుసగా నాలుగిళ్ళ తాళాలు దొంగలు బద్దలు గొట్టి రెండిళ్ళలో భారీ మొత్తంలో బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్ళారు. తిరుపతి రూరల్ వేదాంతపురం పంచాయతి సిపిఆర్‌విల్లాలో తొలుత సోలార్‌ఫెన్సింగ్‌ను దొంగలు కట్‌చేసి 80,81,82,83 వరుసగా ఇండ్ల తాళాలను బద్దలు కొట్టారు.ఇందులో 81వ నంబర్ ఇంటిలోని మేఘనాధరెడ్డికి సంబంధించి 1కిలో బంగారు, 82వ నంబర్‌ఇంట్లో కేశవులునాయుడు అల్లుడికి సంబంధించి 48గ్రాముల బంగారు ఆభరణాలు దొంగలు చోరీచేసుకెళ్ళారు. మరో రెండు ఇళ్ళు గెస్టుహౌస్‌లుగా నడుపుతున్నారు. భారీగా చోరీజరగడంతో తిరుపతి క్రైమ్ పోలీసులు తిరుపతి అదనపు ఎస్పీ రవిమనోహరాచారి, సిఐలు సంఘటనాస్థలికి చేరుకున్నారు. క్లూస్‌టీమ్ పరిశీలించి వేలిముద్రలనుసేకరించింది, భారీ చోరీలతో తిరుపతి నగరవాసులు, శివారుప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## కాణిపాకంలో భారీగా అక్షరాభ్యాసంలు

**-కిక్కిరిసిన ఆస్థానమండపం**



కాణిపాకం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

మాఘ శుద్ధపంచమి (వసంత పంచమి) సందర్భంగా సత్య ప్రమాణాల దేవుడు కాణిపాకం శ్రీవినాయకుని చెంత ఆదివారం భారీ ఎత్తున అక్షరాభ్యాసం కార్యక్రమాలు జరిగాయి. విఘ్ననాథుడైన వినాయకుని చెంత తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే అంతా శుభమే కలుగుతుందని భక్తుల ప్రగాడ విశ్వాసం. దీనికి తోడు వసంతపంచమి సరస్వతీదేవి జన్మించిన శుభదినం కావడంతో కాణిపాకం దేవస్థానంలో భక్తులు పెద్దఎత్తున అక్షరాభ్యాసం కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు తమ పిల్లలకు విఘ్ననాథుని చెంత ఓనమాలు దిద్దించి అక్షరాభ్యాసం చేయించారు. ప్రతిరోజూ ఆలయంలో పదుల సంఖ్యలో మాత్రమే అక్షరాభ్యాసంలు జరుగుతుంటాయి. అయితే ఆదివారం వసంత పంచమి మంచి ముహూర్తం కావడంతో గణనాధుని చెంత అక్షరాభ్యాసం చేయించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆస్థానం మండపం పూర్తిగా నిండిపోయింది. ఈమేరకు సుమారు 250 మంది భక్తులు టిక్కెట్‌లు కొనుగోలు చేసి తమ పిల్లలకు అక్ష్యరాభ్యాసం చేయించారు. అనంతరం అశేషంగా తరలివచ్చిన చిన్నారులకు అర్చకులు అక్షరాభ్యాసం చేయించారు.సోమవారం కూడా వసంతపంచమి శుభఘడియలు వుండడంతో అక్షరాభ్యాసం చేయించడానికి పెత్తఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశాలు వుండడంతో ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## రేపటికి అంతా సిద్ధం

**భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు**

**మాఢవీధుల్లో సంతృప్తికర సౌకర్యాలు**



ప్రభాతవార్తప్రతినిధి–తిరుమల:

మంగళవారం రేపటిరోజు ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఏడువాహనాలపై శ్రీవారు మాఢవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించనున్నందున భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తయ్యాయి. మినీబ్రహ్మోత్సవంగా పిలిచే ఈ వేడుకల్లో అత్యంత ప్రధానమైన రేపు ఉదయం 5.30గంటలకు సూర్యప్రభవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నాన మహోత్సవం ఘట్టాలకు భక్తులు ఎక్కువగా ఉంటారు. రేపటికి కొండ పూర్తిగా ముస్తాబైంది. సామాన్య భక్తుల కోసం టిటిడి విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఆలయ పరిసరాల్లోనూ,మాఢవీధుల్లోనూ గ్యాలరీలు, ప్రత్యేక జర్మన్‌షెడ్లు నిర్మించింది. గ్యాలరీల్లోని భక్తులకు అసౌకర్యం కలగకుండా ,ఏమాత్రం చిన్నపాటి లోటు లేకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు,టీ,కాఫీ పంపిణీ చేసేందుకు టిటిడి ఉద్యోగులు, శ్రీవారిసేవకులు, డిప్యూటేషన్ సిబ్బంది సిద్ధమయ్యారు. భక్తులకు సకల సౌకర్యాలు కల్పనపై స్వయంగా టిటిడి ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పర్యవేక్షణలో డిప్యూటీ ఈఓలు పి.హరీంధ్రనాథ్, లోకనాథం, భాస్కర్, సిఇ సత్యనారాయణ ,వివిఎస్‌ఓలు ఎస్వీవిరామ్‌కుమార్, సురేంద్ర నిమగ్నమయ్యారు.భక్తులు గ్యాలరీల్లోకి చేరుకునేలా, నిష్క్రమణ సాఫీగా ఏర్పాట్లు పూర్తయ్యాయి.

## శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు ఆర్‌డిఓ స్థాయి అధికారుల సహకారం తీసుకోండి

**శ్రీకాళహస్తి అధికారులకు దేవాదాయశాఖ కమిషనర్ సూచన**



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు కదలి వస్తారనే అంచనాలతో ఇద్దరు మంత్రులు ఇక్కడ సమీక్షించారు. అంతేకాక స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఈ సారి శివరాత్రి బ్రహ్మోత్సవాలను 'నభూతో అన్నట్లు' నిర్వహించాలనే పట్టుదలతో ఉన్నారు. కాబట్టి ఇక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆర్‌డిఓ స్థాయి అధికారుల సహకారంతో ఏర్పాట్లు,ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు సాగాలని దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ఆదివారం ఇఓ బాపిరెడ్డి,ఇఇ మురళీధర్‌రెడ్డి, డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణా రెడ్డిలకు సూచించారు. ఆదివారం కమిషనర్ కుటుంబసభ్యులతో కలసి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా శనివారం జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో మంత్రుల నిర్ణయాల అమలులో ఎక్కడా ఇబ్బందుల్లేకుండా చూడాలని కమిషనర్ ఆదేశించారు. మహిళా భక్తులకు జాకెట్, పసుపు కుంకుమలు, వచ్చిన ప్రతి భక్తునికి 13రోజుల పాటు లడ్డు ప్రసాదం, అలాగే 27వ తేది స్థానికులకు ఉచిత దర్శనం అంశాలను చక్కగా ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా క్యూలైన్లలో పాలకుల సూచనలను పరిగణలోకి తీసుకొని ఏర్పాట్లు చేయాలని కమిషనర్ ఇంజనీరింగ్ విభాగానికి సూచించారు. ఇటీవల చోటు చేసుకున్న సంఘటనల దృష్ట్యా ముందు జాగ్రత్తల పై ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించిందన్నారు.

**రెవెన్యూ సమస్యలను మూడు రో జుల్లో పరిష్కరించుకోండి:**

ఆలయానికి సంబంధించిన భూమస్యలకు సంబంధించి రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ సూచనలతో మూడు రోజుల్లో పరిష్కరించాలని సూచించారు. నిధుల విడుదలకు మంత్రి ఆదేశించారు కాబట్టి చక చకా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా సన్నిధివీధిలోని లాడ్జి యజమానితో చర్చించి పరిష్కరించాలన్నారు. శివరాత్రి కి ముందే ఈ సమస్య పరిష్కరించుకోవాలన్నారు. అలాగే ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా స్వర్ణముఖి నది కరకట్ట మీదుగా రోడ్డుతో పాటు కొంత భూ సేకరణకు రూ.కోటి మంజూరు చేసారు కాబట్టి బాదితులతో చర్చించి పరిష్కరించాలన్నారు. ఈ అంశాలకు సంబంధించి పూర్తిగా రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కమిషనర్ సూచించారు.మహాశివరాత్రి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## రోడ్డుప్రమాదంలో ఒకరు మృతి ...

నాయుడుపేట, ఫిబ్రవరి 2ప్రభాతవార్త:

నాయుడుపేట పట్టణంలోని మల్లాం జంక్షన్‌వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డుప్రమాధంలో దశరదరామయ్య(40) మృతిచెందిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది.పోలీసుల సమాచ్చారం మెరకు వివరాలిలా ఉన్నాయి.దోరవారిసత్రం మండలం నెలబల్లి గ్రామానికి చెందిన పున్నేపల్లి దశరదరామయ్య నాయుడుపేటకు వచ్చి పనులు ముగించుకొని నెలబల్లి వెళ్ళేందుకు మల్లాం జంక్షన్ వద్ద జాతీయరహదారిని దాటుతున్న సమయంలో చెన్నై నుండి నెల్లూరువైపు వెళుతున్న గుర్తుతెలియని వాహనం డీకొంది.దీంతో దశరదరామయ్య అకడకక్కడే మృతిచెందాడు.విషయం తెలుసుకొన్న నాయుడుపేట సిఐ బాబి తనసిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహన్ని పరిశీలించారు.అనంతరం మృతదేహన్ని పంచనామ నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైధ్యశాలకు తరళించారు.కేసునమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## వేతన.. వెతలు తప్పవా...!

**ఎస్వీయూలో ప్రతినెల జీతాల కోసం ఎదురుచూపులే....**



తిరుపతి విద్య ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ఎస్వీయూలో గత ఆరు నెలల నుంచి ఉద్యోగులకు వేతనాల వెతలు తప్పడం లేదు. ప్రతి నెలా జీతాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. నెలలో ఏ రోజున జమవుతాయో తెలియని దుర్భరస్థితిలో ఉద్యోగులు కొట్టుమిట్టాడుతున్నారు. గత ఆరునెలల కాలంలో రెండు నెలలకు ఒకసారి, నెల మధ్యలోనూ. నెల చివరన వేతనాలను అందిస్తూ వస్తున్నారు. అధికారులను,ప్రభుత్వాన్ని పలు మార్లు నిలదీసినా తమకేమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఉద్యోగులు వాపోతున్నారు.శాశ్వత, తాత్కాలిక ఉద్యోగులు, పెన్షనర్లు సమయానికి జీతాలు అందక ప్రతి నెలా అప్పులు చేస్తూ, బంగారు నగలను తాకట్టు పెట్టి ఇంటి అద్దె, నిత్యావసరాలను కొనుగోలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రతి ఉద్యోగికి ఒకటో తారీఖున జీతాలు వేస్తామని ప్రకటించింది.కానీ ఏనెలలోనూ ఒకటోతారీఖున జీతాలు పడిన దాఖలాలు లేవని వర్సిటీ సిబ్బది ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈఎమ్ఐలు కట్టుకోలేక, చెక్కు బౌన్స్ అవుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదని,ఉద్యోగులకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని మిగిలిన వర్సిటలలో ప్రతి నెల 3వ తేదీ లోపు జీతాలు అందిస్తున్నారని, కేవలం ఎస్వీయూలో మాత్రమే ఇలాంటి దౌర్భాగ్యం నెలకొందని ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతున్నారు.

## నగరి రామాపురం వద్ద ఘోరరోడ్డుప్రమాదం

## నలుగురు దుర్మరణం







నగరి/పుత్తూరు,ఫిబ్రవరి 2ప్రభాతవార్త:

తిరుత్తణి –తిరుపతి మార్గంలోని నగరి రామాపురం వద్ద ఆదివారం రాత్రి జరిగిన ఘోరరోడ్డుప్రమాదంలో నలుగురు మృతి చెందారు. మరో 14మంది వరకు ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. తిరుపతి వైపు వస్తున్న ప్రైవేట్ బస్సును లారీ ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది. నగరి సిఐ మహేశ్వర్ తెలిపిన వివరాల మేరకు...తమిళనాడు అరక్కోణం నుండి తిరుపతికి వస్తున్న ప్రైవేటు బస్సు నగరి మండలం రామాపురం వద్ద ఓ వాహనాన్ని అధిగమించే క్రమంలో ఎదురుగా వచ్చిన లారీ ఢీ కొనడంతో వడమాలపేటమండలం సీతారామపురానికి చెందిన డి.పార్థసారధి నాయుడు(70); వి.రాజేంద్రనాయుడు (55),తిరుపతికి చెందిన ఎం.ధనుష్(10), తిరుత్తణికిచెందిన ఎస్.కుమార్(55) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.సంఘటన వార్త తెలియగానే రాష్ట్రమంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.

# జర్నలిస్టుల ప్రయోజనాలపై అధ్యయనం చేసి విధివిధానాలు

## - ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్

చిత్తూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:
జర్నలిస్టుల ప్రయోజనాలపై లోతైన అధ్యయనం చేసి విధివిధానాలు రూపొందించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని, ఈ విషయంపై రాష్ట్ర ఎపియుడబ్ల్యుజె నాయకులు సైతం అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం తరపున లబ్ధి జరిగేలా ఒక ముసాయిదాను తయారు చేయాలని పూతలపట్టు ఎమ్మెల్యే, మాజీ జిల్లా ఎపియుడబ్ల్యుజె అధ్యక్షులు డాక్టర్ మురళీమోహన్ అన్నారు. కాణిపాకంలోని ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన చిత్తూరు, తిరుపతి జిల్లాల ఎపియుడబ్ల్యుజె కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర ఎపియుడబ్ల్యుజె అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐవిసుబ్బారావు, రామసుబ్బారెడ్డిలు హాజరయ్యారు. విశిష్ట అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై తాను ప్రభుత్వంతో చర్చిండానికి సిద్ధంగా వుంటానన్నారు. రాష్ట్ర




ఎపియుడబ్ల్యుజె అధ్యక్షులు ఐవిసుబ్బారావు మాట్లాడుతూ ఎపియుడబ్ల్యుజె జర్నలిస్టుల పక్షం నిలబడి సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేసిన చరిత్ర వుందన్నారు. హౌసింగ్ పథకంపై ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు, తిరుపతి జిల్లాల ఎపియుడబ్ల్యుజె నాయకులు రాష్ట్ర ఎపియుడబ్ల్యుజె అధ్యక్షులు ఐవి సబ్బారావు, ఎమ్మెల్యే మురళీమోహన్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా చిత్తూరు ప్రెస్‌క్లబ్ రూపొందించిన 2025-డైరీలను వీరు ఆవిష్కరించారు. సమావేశంలో ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు ప్రసాద్, రాష్ట్ర ఎపియుడబ్ల్యుజె ఉప ప్రధాన కార్యదర్శి బండపల్లి అక్కులప్ప, రాష్ట్ర ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గిరి, చిత్తూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లోకనాథం, మురళీకృష్ణులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అశోక్, చిత్తూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేష్, కాశేశ్వర్‌రెడ్డి, చిత్తూరు, తిరుపతి జిల్లాల ఎపియుడబ్ల్యుజె కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని ప్రెస్‌క్లబ్‌ల కార్యవర్గ సభ్యులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన రజనీకాంత్

గుడిపాల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



జిల్లా వైకాపా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమితులైన రజనీకాంత్ ఆదివారం తిరుపతిలోని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నివాసంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిశారు. ఈ మేరకు తనను జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమించడంతో తాను ఆయన ఎదుటే బాధ్యతలు స్వీకరించాలని నిర్ణయించి ఈ మేరకు ఆదివారం మాజీ మంత్రిని కలిసి పార్టీ బాధ్యతలు స్వీకరించినట్లు రజనీకాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సన్మానించారు.

## సేవా కార్యక్రమాలతోనే మానసిక సంతృప్తి

-పిపిఎస్ అధ్యక్షులు సుబ్రమణ్యం

పలమనేరు,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:
సేవా కార్యక్రమాలతోనే మానసిక సంతృప్తి లభిస్తుందని పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షులు సుబ్రమణ్యం పిళ్లై తెలిపారు. స్థానిక ఎన్జీఓ కార్యాలయం వద్ద పలమనేరు పరిరక్షణ సమితి 8వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



సమితి ఏర్పాటైనప్పటి నుండి పలమనేరులో పలు అభివృద్ధి పనులకు కృషి చేయడంతో పాటు సమితి సభ్యుల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టామన్నారు. అనాథ శవాల తరలింపు కోసం వాహనం ఏర్పాటుకు దాతలు విరాళం అందించారన్నారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డిని సమితి సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆనంద్ బాబు, కార్యదర్శి టి.ఎల్.నరసింహులు, శ్రీపురం సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా సేవలో ఎమ్మెల్యే దంపతులు

గంగవరం,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:



పలమనేరు నియోజవర్గం గంగవరం మండలంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవ పూజలలో పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఆయన సతీమణి రేణుకారెడ్డి పాల్గొన్నారు. ఆదివారం ఆలయ నిర్మాణం జరిగి 26 వసంతాలు పూర్తి కావడంతో ఆలయంలో ప్రత్యేక హోమాలు, పూజలను అర్చకులు నిర్వహించారు. ఈ మేరకు ఆ పూజలలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఆయన సతీమణి రేణుకా రెడ్డి పాల్గొనగా వారికి ఆలయ కమిటీ సభ్యులు సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలమనేరు బాలాజీ కో ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి.బాలాజీ, గంగవరం మండల సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు పోరు జయప్రదం చేయండి

బంగారుపాళ్యం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:
జిల్లా కలెక్టరేట్ ఎదుట ఈ నెల 5వ తేదీన వైఎస్ఆర్‌సిపి చేపట్టిన ఫీజు పోరును జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సునీల్‌కుమార్, లలితకుమారిలు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం మండల వైకాపా కన్వీనర్ రామచంద్రారెడ్డి



స్వగృహంలో ఫీజు పోరు పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యేలు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు కావస్తున్నా ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం చెల్లించలేదని ఆరోపించారు. విద్యాదీవెన, వసతిదీవెన ఫీజులను విద్యార్థులకు అందజేయాలని కోరారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులకు ఇళ్ళకు పంపుతున్నారని ఆరోపించారు. బకాయి వున్న విద్యాదీవెన, ఫీజు రీఎంబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని ఇందులో భాగంగానే వైఎస్ఆర్‌సిపి పిలుపు మేరకు అన్ని జిల్లాల కలెక్టరేట్‌ల ఎదుట ఫీజు పోరు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అమరావతి, వైకాపా నాయకులు దత్తురెడ్డి, థామస్, సర్దార్, కిషోర్‌కుమార్‌రెడ్డి, పాలాక్షిరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, సుబ్రమణ్యం, జగదీష్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన బిజెపి మైనార్టీ నేత అయూబ్ ఖాన్

పుంగనూరు రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి పి. అయాబ్ ఖాన్ ఆదివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఢిల్లీలో ఆయన కార్యాలయం వద్ద కలిశారు. ఈ సందర్భంగా అయూబ్ ఖాన్ పుంగనూరు నియోజకవర్గంలో మైనారిటీల వక్ఫ్ భూములు అన్యాయం అక్రమనకు గురైన విషయం గురించి వివరించారు. నియోజకవర్గంలో కూటమి నేతల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురించి వివరించారు. పుంగనూరు నియోజకవర్గానికి పారిశ్రామిక చేయూత కావాలని, నిరుద్యోగులకు ఉపాధి కోసం చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కూటమి నేతలు చల్ల రామచంద్ర రెడ్డి, గన్న మదన్, మోహన్ బాబు, వేణుగోపాల్ రెడ్డిల సారధ్యంలో జరుగుతున్న కార్యక్రమాలను ఆయనకు వివరించారు.

## ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల సమక్షంలో తెదేపాలో చేరికలు

కుప్పం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



కుప్పం మున్సిపల్ పరిధి 5వవార్డు తంబిగానిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన యువత ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన ముత్తుకుమార్, గంగాధర్, రాజా, అనిల్, ప్రశాంత్, మునిశంకర్, పవన్‌కుమార్, మహర్షి, నిరంజన్, మంజునాథ్ తదితరులకు ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, కౌన్సిలర్ సెల్వరాజ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డా॥ సురేష్‌బాబు, రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, మాజీ సర్పంచ్ సురేష్, యువనేత వాసు, సీనియర్ నేత నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

## కుప్పం మండలానికి 159 స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు

కుప్పం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బ్యాంకు ఆధారిత స్వయం ఉపాధి పథకంలో భాగంగా కుప్పం మండలానికి బిసి, కాపు, కమ్మ, బ్రాహ్మణ, రెడ్డి, క్షత్రియ కార్పోరేషన్‌ల ద్వారా 159 స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేసినట్లు ఎంపిడిఓ విజయదత్ తెలిపారు. వీటిలో బిసి (ఎ,బి,డి,ఇ)లకు 114, ఇబిసి 6, కాపు 25, రెడ్డి 4, కమ్మ 5,బ్రాహ్మణ 3, వైశ్య, క్షత్రియ కార్పోరేషన్ ద్వారా 1 యూనిట్ మంజూరు చేసిందన్నారు. అర్హత కలిగిన వారు తమ ఆధార్, రేషన్, కులధృవీకరణపత్రం, బ్యాంక్‌పాస్ పుస్తకం, ఫోటో ధృవీకరణ పత్రాలతో ఆన్‌లైన్‌లో ఈనెల 7వతేది లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం అందించే ఆర్థిక చేయూత ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని పేర్కొన్నారు.

## ఆపత్కాలంలో ఆదుకున్న విద్యార్థులు

కుప్పం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



డైరెడ్డిపల్లికి చెందిన మునెమ్మ అనే మహిళ అనారోగ్యంతో కుప్పం పిఇఎస్‌లో చేరింది. ఈమె చికిత్సకు అత్యవసరంగా రక్తం అవసరం ఏర్పడింది. దీంతో ఆమె బంధువులు కుప్పం తెదేపా విస్తరణ కమిటీ సభ్యుడు కన్నన్‌ను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన ఆయన ద్రవిడ వర్సిటీలో చదువుతున్న విద్యార్థులు వెంకట్ రాఘవ్, హరీష్‌లతో మాట్లాడి రక్తదానం చేయించారు. దీంతో మునెమ్మ కుటుంబీకులు సకాలంలో స్పందించిన కన్నన్, వెంకటరాఘవ్, హరీష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

కుప్పంరూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని కుప్పం రేంజర్ జయశంకర్ పేర్కొన్నారు. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలోని నడిమూరు పంచాయతీలో చెరువు వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వృక్షాలను నాటి పె ంచడాన్ని ప్రజలు ఓ సామాజిక బాధ్యతగా అలవాటు చేసుకోవాలన్నారు. పచ్చటి చెట్లతోనే ప్రజలకు చక్కటి ఆరోగ్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ కార్యదర్శి చెక్కునత్తం మణి, మాజీ సర్పంచ్ వల్లెప్ప, పార్టీ అధ్యక్షుడు పళని, ఎపిఒ జ్యోతి, డిఆర్వో సమీర్ బాషా, ఎఫ్‌బిఒ రహమాన్, స్థానికులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ

శ్రీరంగరాజపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



మండల పరిధిలోని వివిపురం పంచాయతీ ఆరిమాకులపల్లి గ్రామంలోని విద్యార్థులకు ఆదివారం తమ తల్లిదండ్రులైన చిన్నబుచ్చి నాయుడు, మునెమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు పెద్దబాలశిక్ష పుస్తకాలు పంపిణీ చేశారు. ఇటీవల మునెమ్మ మృతి చెందడంతో ఆదివారం గ్రామంలో కర్మక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు వెయ్యి పెద్దబాలశిక్ష పుస్తకాలను గ్రామంలోని విద్యార్థుల విజ్ఞానంను పెంచడానికి వారి కుమారులు తీసుకువచ్చి మునెమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు పంపిణీ చేశారుపైనేని విజయేందర్‌నాయుడు, పైనేని తులసీనాథం నాయుడు, మురళీ, పుష్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పోలీస్ గ్రీవెన్స్

చిత్తూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:
ప్రజా సమస్యలను పరిష్కరించడానికి జిల్లా పాత పోలీసు కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుండి ఎస్పీ మణికంఠ చందోలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై ఎస్పీ మణికంఠ చందోలు వారి సమస్యలను ఆలకించి క్షేత్ర స్థాయిలో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

చిత్తూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:
ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై తమ సమస్యలను అధికారులకు విన్నవించుకుంటే వాటిని అధికారులు పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరు హాజరు కావాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. అలాగే నియోజకవర్గ, మండల స్థాయిలో సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధిత అధికారులందరు హాజరై ప్రజల నుండి సమస్యలపై వచ్చే వినతిపత్రాలు స్వీకరించి పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

## పాఠశాలలను విలీనం చేయొద్దు

చిత్తూరురూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



విలీనాల పేరుతో ఆదర్శ పాఠశాలల ఏర్పాటు వలన ప్రాథమిక విద్యా గ్రామస్థాయిలో అందుబాటులో లేకుండా పోతోందని జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ చైర్మెన్ గోవిందయ్య ఆధ్వర్యంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఏపిటిఎఫ్-1938, ఎస్టీయు, యుటిఎఫ్, ఏపిటిఫ్- 257, ఆర్‌యుటిపి, ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్, ఎన్జీవోసంఘం, జెఎసి సంఘ నాయకులు పలు అంశాలపై చర్చించారు. తల్లికి వందనం పేరుతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎక్కువమందికి ప్రభుత్వం రవాణా భత్యం భరించినా ఆదర్శపాఠశాలకు పంపరనీ వారి దృష్టి అంతా ప్రైవేట్ బడులపైనే వుంటుందన్నారు. ఫౌండేషన్ పాఠశాలల ఏర్పాటులో 10-15 మధ్య విద్యార్థులు వున్న యెడల ఎస్జీటితో పాటు విద్యార్హత వున్న వాలంటీర్లను ఏర్పాటుతో నాణ్యమైన విద్యను అందించవచ్చుననీ, ఆంగ్లభాష బోధనకు అవకాశం వుంటుందనీ, 3,4,5 తరగతులను కూడా పునరుద్ధరించవచ్చునన్నారు. 20:1, 40:2 రేషియాలో విద్యార్థి ఉపాధ్యాయుల నిష్పత్తిలో పాఠశాలలను కొనసాగించిన 30మంది విద్యార్థులు వుండి భవిష్యత్తులో నమోదు పెరిగే అవకాశముంటే ప్రాథమికోన్నత పాఠశాలలను కొనసాగించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు చెంగల్రాయమండడి, నాథముని, గంటామోహన్, రమణ, నరోత్తమరెడ్డి, ఎన్జీవో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాఘవులు, రఘు, జిల్లా నాయకులు కిరణ్, చిట్టిబాబు, షమీర్, ఎస్‌పిభాషా, వరదరాజులు, అరుణ్‌కుమార్, లత, ఉదయ్, పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

## గొడుగు చింత కూల్‌డ్రింక్ షాపులలో మద్యం అమ్మకాలు

పూతలపట్టు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త
గ్రామానికి మద్యం షాపులు వైన్ షాపుల ద్వారా సరఫరా అవుతుంది. మద్యం ధరలకు క్రమబద్ధీకరించి ఎమ్మార్పీ రేట్లుకు వైన్ షాపుల ద్వారా తెచ్చుకొని అధిక ధరలకు అందిస్తుండగా బెల్టు షాపులు వారికి సమాచారం అందిస్తూ తమ జేబులు నింపుతున్నారు. గతంలో వైన్ షాపులకు సమయపాలన ఉండేది నేడు ఆ సమయ పాలన లేదు వేకువ జామున టీ దుకాణాల కన్న ముందుగానే మద్యం షాపులు వెనుక దారులు తెరుచుకుంటున్నాయి. గొడుగు చింత కూల్‌డ్రింక్ షాపులలో ఉపాధి అన్నట్లుగా మారింది. ఇక్కడ ఒక రూపాయి విలువ చేసేది రూ. 3లకు అదే విధంగా ఇతర వస్తువులు కూడా అదే మాదిరిగా విక్రయిస్తున్నారు. దాంతోకూలీడబ్బులు తాగుడుకు ధారబోస్తున్నారని ఇళ్లల్లో మహిళలు మదనపడు తున్నారు.

## కొనసాగుతున్న శ్రీవీరాంజనేయ స్వామి బాలాలయ ప్రతిష్ట పూజలు

కాణిపాకం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం ప్రధాన ఆలయం ప్రాంగణంలో శ్రీవీరాంజనేయస్వామి బాలాలయ ప్రతిష్ట మహోత్సవం పూజలు రెండోరోజు ఆదివారం కూడా శాస్త్రోక్తంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం వున్న శ్రీవీరాంజనేయస్వామి ఆలయాన్ని పడగొట్టి సుమారు 1.10 కోట్లు రూపాయల వ్యయ అంచనాలతో రాతితో పునర్నిర్మాణం చేయడానికి అమెరికాకు చెందిన ప్రవాస భారతీయుడు ముందుకు వచ్చిన విషయం విధితమే. ఈమేరకు ఆలయాని న పడగొట్టడానికి వీలుగా బాలాలయం ఏర్పాటు చేయనున్నారు. బాలాలయ ప్రతిష్ట మహోత్సవం పూజలు ఆలయ ఈఓ పెంచల కిషోర్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమయ్యాయి. ఈమేరకు ఆలయ అర్చకులు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమగుండం లో ఆదివారం ఉదయం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహావాచనం, రక్షాబంధనం, మూలమూర్తికి నవకలశస్నపనం, అలంకారం, శక్త్యాకరషణము, కలశస్థాపన, అగ్ని ప్రతిష్టహోమములు, బాలాలయస్వామికి ఛాయాదివాసం, మృత్సంగ్రహణం, పంచగవ్యప్రోక్షణ, పర్యజ్ఞీకరణం, పుణ్యాహప్రోక్షణం, హనుమత్ హోమం, పూర్ణాహుతి నివేదన, తీర్థగోష్టి పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే సాయంత్రం, బాలాయస్వామివారికి రక్షాబంధనం, నేత్రోన్మీలనం, బాలాలయ స్వామి స్నపనం, బాలాలయ స్వామి శయనాధివాసం, యాగశాల ఆరాధన, ఆజ్ఞారాధన, రామమంత్రజపం, హనుమత్‌హవనం, తత్త్వాన్యాసహోమం, ప్రాణ ప్రతిష్టహవనం, ప్రాణాధి దశవాయున్యస హోమం, సంపాదాజ్యస్పర్శన, సృష్టికృత్ హవనం, ప్రాయశ్చిత్తహోమం, పూర్ణాహుతి, నివేదన తీర్థ గోష్టి వంటి పూజాధి కార్యక్రమాలను వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, రవిలతో పాటు ఆలయ అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం శీఘ్రదర్శనం క్యూలైన్ ఏర్పాటు : గువ్వల

బోయకొండ(చౌడేపల్లి), ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



శక్తిక్షేత్రం బోయకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చే యాత్రీకుల సౌకర్యార్థం శీఘ్ర, అతిశీఘ్రదర్శనాల క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తేదేపా మండలాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి అన్నారు. బోయకొండపై భక్తుల కోసం ఆయన పలు క్యూలైన్లను ప్రారంభించారు. దినదినాభివృద్ధి చెందుతున్న బోయకొండ గంగమ్మ ఆలయానికి విశేష సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారన్నారు. దర్శనం విషయంలో ఆలస్యం లేకుండా యాత్రీకుల సౌకర్యాన్ని దృష్టిలో వుంచుకొని పలు రకాల క్యూలైన్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆలయ ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం, తేదేపా సీనియర్ నాయకుడు శ్రీధర్‌రాజు(గిరి), బోయకొండ సుబ్బు, సోము, అర్జున్‌రాయల్, గిరినాయుడు, మునీ, ఆలయ అధికార, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్

కుప్పం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



కుప్పం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నియోజకవ ర్గస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 1గంట దాకా ప్రజలనుంచి వివిధ సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో చిత్తూరు ఎంపి

చిత్తూరురూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



ఎన్డీఏ అభ్యర్థిని గెలిపించాలని కూటమి తరపున ఢిల్లీ ప్రజలను చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు అభ్యర్థిస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. కాగా ఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు ఎంపికి సాదర స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు.

## వక్కలిగర కుల సంక్షేమానికి చర్యలు

కుప్పం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



కుప్పం ప్రాంతంలో ఉన్న వక్కలిగర కులస్తుల సంక్షేమానికి సిఎం చంద్రబాబు నాయుడు సూచనలతో తగు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆదివారం కుప్పంలో వక్కలిగర కులస్తుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఆదిచింతన గిరి పీఠాధిపతి స్వామి నిర్మలానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి నిర్మలానంద మాట్లాడుతూ కుప్పం ప్రాంతంలో తమకు ప్రభుత్వ భూమి కేటాయిస్తే తమ పీఠం తరపున పాఠశాల నిర్మిస్తామని పేర్కొన్నారు. వక్కలిగరలు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన సూచించారు. అనంతరం వక్కలిగర సేవా సంఘం కేలండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత డా॥ సురేష్‌బాబు, నేతలు అశోక్, హేమాంబర గౌడు, జడ్పీటిసిలు శ్రీనివాసులు, కృష్ణమూర్తి, వక్కలిగర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 350మందికి ఉచిత వైద్య పరీక్షలు

రామకుప్పం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



కుప్పం శ్రీ ప్రియనర్సింగ్ హోం ఆధ్వర్యంలో ఆదివారం చిన్నబల్దారులో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించించింది. ఈసందర్భంగా వైద్యులు సుమారు 350మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, మాత్రలు పంపిణీ చేశారు. 30మందిని శస్త్ర చికిత్సల కోసం ఎంపిక చేసి రెఫర్ చేశారు. కార్యక్రమంలో పిఎంఎసభ్యులు తులసిరాం, విజయమోహన్, మధురాం, దయాకర్, వైద్యులు వెంకటేశ్వర్లు, సత్యం, వెంకటలక్ష్మి, ప్రశాంత్, గుండువేల్, సుబ్బారెడ్డి, పిఆర్ఎ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఎంతో ఊరట



- రాష్ట్ర తెదేపా అధికార ప్రతినిధి గౌనివారి

శాంతిపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఎంతో ఊరట లభించిందని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నా న్నరు. ప్రజల కొనుగోలు శక్తి పెంచేలా, యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా, రైతుల వ్యవసాయం లాభసాటిగా మారేలా బడ్జెట్ ఉందన్నారు. బడ్జెట్‌ను పరిశీలిస్తే పోలవరం ప్రాజెక్టు, విశాఖ పోర్టులకు అదనపంగా నిధులు మంజూరు చేశారన్నారు. ప్రకృతి వ్యవసాయంకు అదనంగా వంద కోట్లు, రోడ్లు, వ ంతెనల ప్రాజెక్టుకు 240 కోట్లు, వైజాగ్ - చెన్నై కారిడార్‌కు 285కోట్లు, వైజాగ్ స్టీల్స్‌కు క్యాపిటల్ ఓటిలే కింద 3295కోట్లు కేటాయించారన్నారు. దేశంలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు 1,71437లక్షల కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## సేవా సంస్థ కార్యక్రమాలు వెలకట్టలేనివి

తొట్టంబేడు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త
హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ కార్యక్రమాలు వెలకట్టలేనివని రాయలసీమ విద్యాసంస్థల అధినేత కాయం సుబ్బరామిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని నగరివీధిలో ఉన్న హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ 158వ నెల దివ్యాంగులకు ఇచ్చే సరుకుల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేయగా సంస్థ అధినేత మునీర్‌బాషా ఆయన్ను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ హెల్పింగ్



హ్యాండ్స్ సభ్యులందరు తన స్నేహితులని తన సాయం కూడా ఎల్లప్పుడు ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రతి ఏడాది ఇద్దరు పిల్లలకు హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ద్వారా తీసుకుని వస్తే వారికి ఫీజులో రాయితీ ఇస్తామన్నారు. సంస్థ ప్రతినెలా ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసర సరుకులు ఇవ్వడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మునీర్‌బాషా, సభ్యులు గరికపాటి రమేష్‌బాబు, గుమ్మళ్ళ రాజేశ్వరరావు, రవి, బాబాఫరీద్ మరియు హెల్పింగ్ హ్యాండ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## తపాలాబీమాను సద్వినియోగం చేసుకోండి

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త




తపాలా బీమాను సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి సబ్ డివిజన్ తపాలాశాఖ ఇన్‌స్పెక్టర్ బాలాజీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని చల్లపాలెం గ్రామానికి చెందిన వంకాయలవాటి హర్షవర్ధన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఇతను చల్లపాలెం బ్రాంచ్ తపాలా కార్యాలయంలో తపాలా జీవిత బీమాను తీసుకుని ఏడాదికి రూ.72వేలు చొప్పున మూడు సంవత్సరాలు చెల్లించారు. దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడని దీనిపై తపాలాశాఖ డెత్‌క్లైమ్‌కి సంబందించి రూ.6,47,581 లక్షలు మంజూరు చేసిందని వివరించారు. ఈనేపథ్యంలో శనివారం మృతుని తల్లి వంకాయలపాటి మాయాదేవికి మంజూరు మెమోను అందించారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా బీమాను తపాలాశాఖ ఫిబ్రవరి 1884న ప్రారంభించిందని పేర్కొన్నారు. ఇప్పటికే 141 సంవత్సరాలు పూర్తి చేసుకుందని అన్నారు. ఇతర బీమా సంస్థల కన్నా తపాలా జీవిత బీమా తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ అందిస్తుందన్నారు. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్(పిఎల్ఐ) గ్రామీణ తపాలా జీవిత బీమా(ఆర్‌పిఎల్) గురించి తమ గ్రామాల పరిధిలో ఉన్న బ్రాంచి పోస్టాపీస్‌లకు వెళ్ళి తమ సిబ్బందిని సంప్రదిస్తే వివరాలు అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో తపాలాశాఖ అధికారులు కుషీత్ బేగం, వాసుదేవ, మురళీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పైప్ లైన్ లీకేజీ: మరమ్మతుల్లో సిబ్బంది

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మున్సిపల్ మంచినీటి సరఫరాకు సంబంధించిన పైప్ లీకేజిలలో మంచినీటి సరఫరాకు అంతరాయం కల్గుతుందని మున్సిపల్ కమిషనర్ బి, యస్ గిరికుమార్ ఆదివారం తెలిపారు. మద్రాసు రోడ్డులోని చిలకమ్మ గుడి వద్దపెద్ద పైప్‌లైన్ 800 జిఆర్‌పి దెబ్బతిని పగలటంతో మంచినీటి సరఫరాకు రెండు రోజులుగా అంతరాయం కల్గుతుందని కమిషనర్ వివరించారు. ఇంజనీరింగ్ విభాగం మంచినీటి సరఫరా విభాగం రెండు రోజులుగా రేయింబవళ్ళు కృషి చేస్తున్నారని అయితే లీకేజి అరెస్టు కష్టంగా మారిందన్నారు. కాబట్టి సోమవారం కూడా పట్టణంలో మంచినీటి సరఫరా అలస్యం జరిగే అవకాశం ఉందని కమిషర్ గిరికుమార్ తెలిపారు.పట్టణ ప్రజలు సమస్యను అర్ధం చేసుకొని సహకరించాలని ఆదివారం ఓ ప్రకటనలో కోరారు.

## నేడు ఈద్‌గాహ్ గోడ పనులు ప్రారంభం

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

శ్రీకాళహస్తికి సమీపంలోని ఈదుల గుంటలో ఈద్‌గాహ్ పనులను సోమవారం ఉదయం 10గంటలకు ప్రారంభించనున్నట్లు జామియామస్‌జిద్ ముతవల్లి అక్రమ్‌సాహెబ్ వివరించారు.1995లో అప్పటి శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ప్రస్తుత శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి తండ్రి మైనారిటి ముస్లింలకు ఈదుల గుంటలో ఈద్‌గాహ్ ఏర్పాటుకు స్థలం కేటాయించారు.ఇక్కడే షాదీమహల్‌ను కూడా నిర్మించటానికి నిధులు మంజూరు చేయించారు. ఇటీవల శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి రూ.50లక్షలతో అభివృద్ధి పనులు రంజాన్ ప్రార్ధనల లోపల చేపట్టాలని భావించి పరిశీలించారు. ఈద్‌గాహ్ గోడ పనులు మొదట పూర్తి చేయాలని భావించారు.ఈ నేపథ్యంలో సోమవారం పనులు ప్రారంభించనున్నారని పట్టణానికి చెందిన ముస్లింలు హాజరు కావాలని ముతవల్లి అక్రమ్ సాహెబ్ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు.

## నేడు టిడ్కో చైర్మెన్‌చే అపార్టుమెంట్ల పరిశీలన: సమావేశం

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి2 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న టిడ్కో ఇళ్ళను సోమవారం చైర్మెన్ అజయ్ పరిశీలించనున్నారు. ఇక్కడ సుమారు 4500 ఇళ్ళను నిర్మించారు.అయితే తుది మెరుగులు దిద్దటానికి మౌళిక సదుపాయాలు కల్పించుటకు రూ.50కోట్లు అవసరమని ప్రతిపాదనలు సిద్దం చేసారు.ఈ మేరకు ప్రభుత్వానికి నివేదికలు కూడా పంపారు. ఈ టిడ్కో ఇళ్ళకు సంబంధించిన లబ్దిదారులకు సుమారు 6 సంవత్సరాల క్రితం కేటాయింపు టోకెన్లు కూడా జారి చేసారు. ఇక్కడ అపార్టుమెంట్లో గృహాల కోసం కొందరు అప్పులు చేసి డిపాజిట్లు చేసారు. కొందరికి ఇళ్ళు రాకున్నా బ్యాంకులు రుణం చెల్లించమంటూ నోటీసులు జారి చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మార్చి ఏప్రిల్‌లో లబ్దిదారులకు ఇళ్ళను అప్పగించుటకు అధికారులను పరుగులు తీయిస్తున్నారు.ఈ నేపథ్యంలో వాస్తవ పరిస్థితిని పరిశీలించుటకు టిడ్కో చైర్మెన్ అజయ్ సోమవారం శ్రీకాళహస్తి వెంకటగిరిల్లోని టిడ్కో గృహాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించుటకు హాజరౌతున్నారు. ఆయన ఉదయం 11-3గంటల మధ్య రావచ్చునని రాజీవ్‌నగర్‌లో టిడ్కో అపార్టుమెంట్ల వద్దనే సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ బి.యస్ గిరికుమార్ తెలిపారు.

## నెహ్రు యువ కేంద్ర ఆధ్వర్యంలో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్

తిరుపతిరూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:




నెహ్రు యువ కేంద్ర ఆర్థిక సహకారంతో మహర్షి అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక యూత్ హాస్టల్లో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ పంచాయతీల నుంచి వచ్చిన వ్యక్తులకు, మహర్షి అభ్యుదయ సేవా సమితి ఉద్యోగులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. లెమన్ అండ్ స్పూన్, షటిల్, వాలీబాల్, మ్యూజికల్ చైర్స్ తదితర పోటీలను నిర్వహించారు. వివిధ రకాల ఆటల పోటీలలో ప్రతిభకనబరిచిన వారికి నెహ్రు యువ కేంద్ర జిల్లా అధికారి యూత్ కో-ఆర్డినేటర్ ప్రదీప్‌కుమార్ చేతుల మీదగా బహుమతులను అందజేసారు. మహర్షి అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు కంసాని జ్ఞానశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ చిత్తూరు నెహ్రు యువ కేంద్ర సహకారంతో ప్రతి ఏడాది అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే యూత్ హాస్టల్లో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. మానసిక వికాసానికి, శారీరక దృఢత్వానికి ఆటలు, క్రీడలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవిలాల సర్పంచ్ చెందిలి వెంకటరమణ, బాబురెడ్డి, యూత్ హాస్టల్ మేనేజర్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఐసీ క్యాంప్‌కు మహిళా వర్సిటీ విద్యార్థులు

తిరుపతి విద్య, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



నరసాపూర్ వేదికగా సోమవారం నుంచి ఈనెల 10 వరకు జరగనున్న నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్లో మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు పాల్గొననున్నారు. క్యాంపుకు ఎంపికైన విద్యార్థినులు లావణ్యకుమారి, రీతిగా, ఏపీ కాంటినెంట్ లీడర్గా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై అనితలను వీసీ ప్రొఫెసర్ ఉమ,రిజిస్ట్రార్ రజని ఆదివారం ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ స్వాతి, డాక్టర్ మాధవి పాల్గొన్నారు.

## ఎస్వియూ,వేదిక్ యూనివర్సిటీల చుట్టూ కంచె ఏర్పాటు చేయాలి

డాక్టర్ నారాయణ గౌడ్

తిరుపతి విద్య, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



తిరుపతి ఆధ్యాత్మికంగానే కాకుండా ఐదు విశ్వవిద్యాలయాల విద్యా కేంద్రంగా విరజిల్లుతుందని ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ భారతదేశ విశ్వవిద్యాలయాలలో ఎస్వియు ప్రత్యేకమైన గుర్తింపు కలిగి ఉన్నది. ఇక్కడ విద్యను అభ్యసించిన వారు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలుగా ప్రజా సేవలో నిమగ్నమై దేశ విదేశాలలో వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. ఇటువంటి ఘన చరిత్ర కలిగిన యూనివర్సిటీలో ఇటీవల నెల రోజుల నుండి చిరుత పులి సంచారంతో విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతరులు భయాందోళనకు గురవుతున్నారు. నాలుగు రోజుల క్రితం లైబ్రరీ వెనకాల జింక,కుక్కను రెండు రోజుల క్రితం వేదిక్ యూనివర్సిటీ ఎడి బిల్డింగ్ వద్ద కుక్కను చిరుత పులి దాడి చేసి చంపడం జరిగింది.తక్షణమే టీటీడీ, ఎస్ వి యు,వేదిక్ యూనివర్సిటీ,అటవీ ఉన్నత అధికారులు సమన్వయంతో చుట్టుపక్కల ముళ్ళ కంచెను ఏర్పాటుచేసి చిరుత పులి రాకను నిలువరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

## జాతీయ విద్యాపరిశోధన శిక్షణకు సురేష్

శ్రీకాళహస్తి, జనవరి 2 ప్రభాతవార్త



జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో డిల్లీలో ఫిబ్రవరి 4 నుంచి 13వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి రీసోర్స్ పర్సన్‌ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మరియు ప్రసంగించే అరుదైన అవకాశం శ్రీకాళహస్తి మండలం ఊరందూరు ఉన్నత పాఠశాలకు చెందిన సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు కూనాటి సురేష్‌కు లభించింది. నిష్ట జాతీయస్థాయి శిక్షణ కార్యక్రమాలను రూపొందించి రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలకు ప్రణాళిక రచించనున్నారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్తులు మరియు విద్యార్థులు అభినందించారు.

## దళిత సర్పంచ్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

విజయపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

మండలంలోని పాతార్కాడు దళిత సర్పంచ్ బొబ్బిలిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆలిండియా యువజన సంఘం మండల అధ్యక్షుడు సెల్వం మండలంలోని పన్నూరు సబ్‌స్టేషన్‌లో ఆదివారం డిమాండ్ చేశారు. సర్పంచ్‌పై దాడి చేసి రెండు నెలలు కావస్తున్నా పట్టించుకోవడం లేదని, అధికారులు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## నేడు ఈద్‌గాహ్ గోడ పనులు ప్రారంభం

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

శ్రీకాళహస్తికి సమీపంలోని ఈదుల గుంటలో ఈద్‌గాహ్ పనులను సోమవారం ఉదయం 10గంటలకు ప్రారంభించనున్నట్లు జామియామస్‌జిద్ ముతవల్లి అక్రమ్‌సాహెబ్ వివరించారు.1995లో అప్పటి శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ప్రస్తుత శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి తండ్రి మైనారిటి ముస్లింలకు ఈదుల గుంటలో ఈద్‌గాహ్ ఏర్పాటుకు స్థలం కేటాయించారు.ఇక్కడే షాదీమహల్‌ను కూడా నిర్మించటానికి నిధులు మంజూరు చేయించారు. ఇటీవల శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి రూ.50లక్షలతో అభివృద్ధి పనులు రంజాన్ ప్రార్ధనల లోపల చేపట్టాలని భావించి పరిశీలించారు. ఈద్‌గాహ్ గోడ పనులు మొదట పూర్తి చేయాలని భావించారు.ఈ నేపథ్యంలో సోమవారం పనులు ప్రారంభించనున్నారని పట్టణానికి చెందిన ముస్లింలు హాజరు కావాలని ముతవల్లి అక్రమ్ సాహెబ్ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు.

## ఒరూరు రోడ్డుకు మోక్షం

విజయపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



మండలంలోని ఒరూరు వద్ద తిరుత్తణి-నాగలాపురం రోడ్డు దుస్థితికి చేరుకుని తరచూ ప్రమాదాలు సంబవిస్తూ ఉన్నాయి. ఈ విషయమై స్పందిం చిన అధికారులు ఆదివారం మరమ్మతు చర్యలు నిర్వహించారు. మండలంలో గుంతలమయమైన రోడ్డులను మరమ్మతు చర్యలు చేపట్టడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరాజు, సాగునీటి సంఘ అధ్యక్షుడు గాలి రమేష్, తెలుగునాడు జిల్లా కార్యదర్శి గుణశేఖర్‌రెడ్డి, నాయకులు రమణయ్య, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## స్థూల దేశీయోత్పత్తి పెంపు దిశగా బడ్జెట్

స్విమ్స్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ గోపి దేవరకొండ

తిరుపతి హెల్త్, జనవరి 2 ప్రభాతవార్త :




స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)ని పెంచి వికసితభారత్‌గా అభివృద్ధి చేసేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టిం దని స్విమ్స్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ గోపి దేవరకొండ వెల్లడించారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ)తిరుపతి చాప్టర్ ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతిలో బడ్జెట్-2025పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోపిదేవరకొండ హాజరై మాట్లాడారు. భారత్ రానున్న రోజుల్లో ఐదు ట్రిలియన్ డాలర్స్ ఎకానమీ దిశగా వృద్ధి చెందేందుకు అడుగులు వేస్తోందన్నారు. ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ వి. భాగ్యతేజ మాట్లాడుతూ ఆదాయపు పన్ను స్లాబ్ రూ.12లక్షలకు పెంచడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఎస్ఐ తిరుపతి చాప్టర్ అధ్యక్షుడు కె. శ్రీనివాసరావు, కార్యదర్శి దుద్యాల చంద్రమోహన్, కోశాధికారి ఆచార్య చక్రవర్తి రాఘవన్, కార్యవర్గ సభ్యులు ఆర్‌సికె రాజు, మధుసూదన్, రాజేష్, మాజీ ఛైర్మన్లు డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ ఎన్.బి సుధాకర్‌రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు హర్షవర్ధన్‌రెడ్డి, పాల్గొన్నారు.

## జాతీయ విజ్ఞాన ప్రదర్శనలో "శ్లోక-ఎ బిర్లా స్కూల్ " ఘనత

ఆకట్టుకున్న బాలాదిత్య, కేతన్ క్రిష్ "ఆర్టిఫియల్ రైపనర్ డిటెక్టర్"

ప్రిన్సిపాల్ వీణావాణి




చంద్రగిరి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: జాతీయ స్థాయి విజ్ఞాన ప్రదర్శనలో "శ్లోక-ఎ బిర్లా స్కూల్ " రాష్ట్ర ఖ్యాతిని దేశ స్థాయిలో సగౌరవంగా నిలిపి ఘనత వహించినట్లు ప్రిన్సిపాల్ వీణావాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె మాట్లాడుతూ హర్యానలోని గురుగ్రామ్ 46 సెక్టార్ నందు గల అమేతి ఇంటర్నేషనల్ స్కూల్ (సిబిఎస్ఇ) నందు రెండు రోజుల క్రితం జాతీయ విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో ఆంధ్రప్రదేశ్, తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, తొండవాడలోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ప్రాతినిధ్యం వహించినట్లు తెలిపారు. తమ పాఠశాలకు చెందిన బాలాదిత్య, కేతన్ క్రిష్ విద్యార్థులు మెంటార్ సతీష్ పర్యవేక్షణలో రూపొందించిన "ఆర్టిఫియల్ రైపనర్ డిటెక్టర్" (రసాయనాలతో మాగబెట్టిన పండ్లను గుర్తించే పరికరం) ప్రాజెక్ట్ జాతీయ స్థాయి ప్రదర్శనలో అందరి మన్ననలు అందుకుని విజేతగా నిలిచినట్లు వివరించారు. విద్యార్థులలో మరింతగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొం దించే దిశగా కృషి చేస్తామని అన్నారు. ఈ నేపథ్యంలో బాలాదిత్య, కేతన్ క్రిష్ విద్యార్థులు మెంటార్ సతీష్‌లను స్కూల్ డైరెక్టర్ శ్రీవత్సవ, ప్రిన్సిపాల్ వీణావాణి అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## శివయ్య సేవలో కాణిపాకం ఇఓ

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరా లయంలో వెలసిన వాయు లింగేశ్వరుని సేవలో కాణిపాకం ఇఓ పెంచల్ కిషోర్ పాల్గొన్నారు. ఆయనకు దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆయనకు ఏర్పాట్లును ప్రోటోకాల్ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి పర్యవేక్షించారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం తరువాత వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

## 4న రథసప్తమికి ఏర్పాట్లు:

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయం ఈ నెల 4న రథసప్తమికి ముస్తాబు చేస్తున్నట్లు ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి ఆదివారం మీడియాకు తెలిపారు. మంగళవారం మాఘశుద్ద సప్తమి సందర్భంగా సూర్యభగవానుడు భక్తులకు దర్శనమివ్వనున్నారని ఇందుకు ఆలయంలోని స్వామి గర్భగుడి ఎదురుగా గడప వద్ద సూర్యభగవానునికి పూజలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు.ఈ మేరకు అధికారులకు సూచనలు చేసారు.అలాగే జలవినాయక ఆలయానికి సమీపంలో ఉన్న 'రుద్రపాదాల' వద్ద ఛాయాఉషాదేవి సమేత సూర్యభగవానుని ఆలయంలో ఉదయం 6గంటలకు కలశం ప్రతిష్టించి అభిషేకాలు, ధూపదీప నైవేద్యాలు అందించబడుతుందన్నారు. తరువాత ఆలయంలో ఒరెండవ కాలం ముగిసిన తరువాత 7.30గంటలకు స్వామి అమ్మవార్లను అలంకార మండపం ముస్తాబు చేసి స్వామి వారిని సూర్యప్రభ వాహనంలోనూ, అమ్మవారిని చప్పరంలో ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించబడుతుందని ఇఓ టి.బాపిరెడ్డి వివరించారు.

## రవాణాశాఖమంత్రికి శివయ్య ప్రసాదాలు

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



రాష్ట్ర రవాణా శాఖ మంత్రికి ఆదివారం తెలుగుదేశం నాయకులు శివయ్య ప్రసాదాలను అందించారు. రాయచోటిలోని రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఇంటికి శ్రీకాళహస్తికి చెందిన తెలుగుదేశం నాయకులు డిల్లిబాబు,కాసరం రమేష్, రాకేష్‌లు శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల వద్ద మంత్రి పేర పూజలు జరిపించారు. ఆ ప్రసాదాలను మంత్రి రాం ప్రసాద్‌రెడ్డికి అందించారు. స్వామి వారి ఆలయంలోని దుశ్శాలువతో సత్కరించారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించి ప్రసాదాలను అందించారు.

## మునీశ్వరునికి ప్రహారిగోడ: పూజలు

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి-విచ్చాటూరు మార్గంలోని కైలాసగిరి కాలనీ సమీపంలో రహదారి పక్కన ఎన్నో దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకొని మునీశ్వరుని జమ్మి చెట్టుకు ప్రత్యేకంగా ఓ భక్తుడు ప్రహరి నిర్మించారు. అలాగే రక్షణగా ఫెన్సింగ్ లాగించారు. ఇక్కడ నగరమోహన్ అనే భక్తుడు ఆలయ రూపం కల్పించారు.ఇక్కడ ఆది, సోమ వారాల్లో చుట్టుపక్కల నివాశస్థులు,అలాగే గ్రామాల ప్రజలు రాజీవనగర్ వాసులు అధిక సంఖ్యలో మొక్కులు చెల్లించుకుంటుంటారు.ఇక్కడే సహపంక్తి భోజనాలు చేస్తుంటారు.తన మొక్కు మేరకు భక్తులకు సదుపాయాలు కల్పించుటకు చర్యలు తీసుకున్నామని వివరించారు.ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# తిరుపతి డివిజన్

## ఇనుప టెలిఫోన్ ఫోల్స్‌పై కరెంట్ వైర్లు



పాకాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

పాకాల మండలం దామలచెరువు పంచాయితీ కుక్కలపల్లి చెరువు కట్టపై వీధి దీపాల కొరకు పాత టెలిఫోన్ ఫోల్స్ వాడటం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఇనుప స్తంభాలకు విద్యుత్ వైర్లు చుట్టేసి రాత్రి పగలు వీధి దీపాలు వెలుగుతూ ఉన్నా పట్టించుకునే నాధుడే కరువైపోగా విద్యుత్ స్తంభాల విషయంలో ఎటువంటి భద్రత చర్యలు తీసుకోకపోగా ఏదైనా సమస్య తలెత్తి టెలిఫోన్ స్తంభానికి కరెంటు పాసై మనుషులకు, పశువులకు ఏదైనా ప్రమాదం సంభవిస్తే బాధ్యత ఎవరిది. దీనికి ఏపి ట్రాన్స్కొ అధికారులు సమాధానం ఇవ్వాలని ప్రజలు అంటున్నారు.

## కొత్త సిసి రోడ్డులేనా, పాతరోడ్ల సంగతేంటీ

పాకాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



పాకల మండలం స్థానిక పట్టణంలోని సిసి రోడ్లు చాలా చోట్ల డ్యామేజ్ అయిపోయి పాదచారులు, వాహనదారులు నిత్యం ఇబ్బంది పడుతున్నారు. కొత్త రోడ్లకు అనుమతులు ఇస్తున్న అధికారులు పాత రోడ్ల పైన దృష్టి సారించి పట్టణంలోని అన్ని సిసి రోడ్డుపై ఏర్పడ్డ గోతులన్నీ యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాల్సిందిగా స్థానికులు నుంచి పెద్ద ఎత్తున విజ్ఞప్తులు అందుతున్నాయి. గోతుల మొత్తాన్ని ఒక అంచనా వేసి పాకాల పంచాయితీ వారు త్వరితగతిన పనులు చేయాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

## అమరావతి నిర్మాణానికి విరాళం

వడమాలపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



అమరావతి నిర్మాణం కోసం వడమా లపేట మండలం సీతారామపురం గ్రామస్తులు తమవంతు సహాయంగా 50 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఆదివారం తిరుపతిలో నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ కలసి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా అమరావతి, రాజధానిగా పునర్నిర్మాణంలో సీతారామపురం గ్రామస్తులు పాలు పంచుకోవడం చాలా సంతోషకరమని అభినందించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి ధనంజయలునాయుడు, నాయకులు దేవానంద నాయుడు, దేవరాజులనాయుడు, మునినాథం, హరిప్రసాద్, పార్ధసారథి నాయుడు, రాజేంద్ర, చెంగల్రాయులు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా కమిటీలో నలుగురికి ఉన్నత పదవులు

కేవీబీ పురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

ఉమ్మడి చిత్తూరు తిరుపతి వైసీపీ జిల్లా కమిటీలో సత్యవేడు నియోజకవర్గం కేవీబీ పురం మండలంలో నలుగురు పార్టీ సీనియర్ నేతలకు కమిటీలో జిల్లా హోదా కల్పించారు. తిమ్మసముద్రం గ్రామానికి చెందిన సీనియర్‌నేత బొర్రా మాధవిరెడ్డికి ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా రెండో సారి పార్టీ కేంద్ర కార్యాలయం హోదా కల్పించారు. అదే విధంగా ఆరే గ్రామానికి చెందిన ధరణి ధనంజయలురెడ్డికి ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులుగా పార్టీకేంద్ర కార్యాలయం హోదా కల్పించింది. ఎగువపూడి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నేత శాస్త్రిరాజుకు రెండో సారి ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులుగా పార్టీ కేంద్ర కార్యాలయం హోదా కల్పించింది. ఎంఎ రాజుల కండ్రిగ గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నేత పాడి లాల్‌బ్ యాదవ్‌కు ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లా క్రియాశీలక కార్యదర్శిగా పార్టీ కేంద్ర కార్యాలయం హోదా కల్పించింది. దీంతో కేవీబీపురం మండలానికి చెందిన పార్టీ సీనియర్ నేతలకు పార్టీలో అంకితభావంతో చిత్తశుద్ధిగా వ్యవహరించే నేతలకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లా హోదాలో బాధ్యతలు కల్పించడంతో నేతల్లోను కార్యకర్తలోను జోష్ పెరిగింది.

## ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్

కమిటీ సభ్యులుగా రమేష్ నియామకం

కేవీబీ పురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యునిగా డా. పాలమంగళం రమేష్ నియమితులయ్యారు. ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్మన్‌గా తిరుపతి జిల్లాకలెక్టర్ వెంకటేశ్వర్ ఉన్న ఈ కమిటీలో సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం సైతం మెంబరుగా ఉన్నారు. అదే విధంగా గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ నాగమల్లేశ్వరరావు డీఎంఅండ్‌హెచ్‌వో బాలకృష్ణ నాయక్, మైన్స్ అండ్ జియాలజీ ఏడీ బాలాజీ నాయక్ సైతం మెంబర్లుగా ఉన్నారు. ఇలాంటి మానిటరింగ్ కమిటీలో కేవీబీ పురం మండలం వగత్తూరు గ్రామానికి చెందిన సామాజికవేత్త పాలమంగళ గోపాల్ తనయుడు పాలమంగళం రమేష్ నియమితులయ్యారు. విద్యావేత్త అయిన రమేష్ పీహెచ్‌డీ పూర్తి డాక్టరేట్ పొంది పుత్తూరులో ప్రొఫెసర్‌గా కొనసాగుతున్నారు. మండల కేంద్రంలో 30 లక్షల రూపాయలతో అంబేద్కర్ భవన నిర్మాణ కార్యక్రమానికి సైతం తనవంతు కృషి చేశారు. ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీలో అవకాశం దక్కింది. దీంతోపార్టీలకు అతీతంగా పలువురు రమేష్‌ని అభినందించారు.

## ఘనంగా ఏఐ రోబోటిక్ ఎగ్జిబిషన్

పుత్తూరురూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:




పుత్తూరు పట్టణంలోని కాపువీధిలోని వివేకానంద పాఠశాలలో విద్యార్థులచే తయారు చేసిన ఏఐ రోబోటిక్ ఎగ్జిబిషన్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రైవేటు విద్యాసంస్థల రీజినల్ జోనల్ ప్రెసిడెంట్ విశ్వనాథరెడ్డి, జిల్లా ప్రెసిడెంట్ ఓబుల రమణారెడ్డి, సాయిజ్యోతి కళాశాల కరస్పాండెంట్ రమేష్‌లు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సాంకేతికత అవసరమని తెలియజేశారు. అందుకు అనుగుణంగా విద్యార్థి దశలో నుంచే ఏఐ సాంకేతికతను తెలియజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సదాశివం, డైరెక్టర్ సాహిత్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత ఏకాత్మతా యాత్ర ప్రతినిధులకు ఘన స్వాగతం

రేణిగుంట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త




భారత ఏకాత్మతా ప్రతినిధులకు రేణిగుంట రైల్వే స్టేషన్లో ఆదివారం ఘన స్వాగతం లభించింది.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం భారత ఏకాత్మతా యాత్ర దక్షిణాది రాష్ట్రాలలో జరుగుతుంది. ఈ యాత్రలో భాగంగా ఈశాన్య రాష్ట్రాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు నాలుగు రోజులపాటు ఆంధ్రప్రదేశ్ సంస్కృతి సంప్రదాయాలను, విద్యాసంస్థలు తదితర అంశాల పరిశోధన అవగాహన కోసం తిరుపతి జిల్లాకు సుమారుగా 26 మంది ప్రతినిధులకు వచ్చారు. వీరిని ఆర్ఎస్ఎస్ సహ ప్రాంత ప్రచారక్ జనార్దన్,టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి తదితరులు ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదనాన్ని, సంస్కృతి సంప్రదాయాలను విద్యా సంస్థలు, తిరుమల శ్రీవారి ప్రాశస్త్యాన్ని వివరించారు. నాలుగు రోజులు జరిగే యాత్రలో శ్రీహరికోట, శ్రీ సిటీ, ఐఐఎస్ఈఆర్, ఐఐటి, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, జాతీయ సంస్కృత విద్యాపీఠం లలో పర్యటించి ఉపాధ్యాయులు, ఆచార్యులు విద్యార్థులతో చర్చలు జరుపుతారని ఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్గానీ సోమశేఖర్ తెలిపారు. స్వాగత కార్యక్రమంలో తిరుపతి విభాగ ప్రముఖ డాక్టర్ మాలపాటి వెంకట రమణయ్య, రాష్ట్రసంఘటన కార్యదర్శి సుమన్, విభాగ కార్యదర్శి పూజారి రాఘవేంద్ర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సురేంద్ర, విద్యార్థి నేతలు స్థానిక విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE(SENIIOR DIVISION) ,CHITTOOR
E.A.No. 35 of 2024
O.E.P.No. 70 of 2015
O.S.No. 179 of 2014
Between:
C.Munaswamy Naidu(died) and others ... Petitioner/DHrs
And:
V.Mahesh Reddy ..Respondent/J.Dr
NOTICE TO RESPONDENT/ JUDGEMENT -DEBTOR
To,
V.Mahesh Reddy,
S/o Late V.Sadasiva Reddy, residing at Samireddy palle village & Post,Penumur Mandal,Chittoor Dt.
Please take notice that E.A.No.35 of 20204 in O.E.P.No. 70 of 2015 in O.S.No.179 of 2014 on the file of the Prl.Civil Judge(Senior Division) Chittoor filed for your appearance, you may appear either in person or through Advocate before the Hon'ble Court on 07-02-2025 at about 10-30 A.M., failing which the above matter will be decided in you absence.
(By order of this Hon'ble Court)
S.K.ABDUL RAHIMAN,B.A.,B.L., Advocate, Chittoor,Cell:9441393597

## వైసీపీ ఫీజు పోరును విజయవంతం చేయండి

కోట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ఈ నెల 5వ తేదీన వైసీపీ నేతలు, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులతో కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు వైసీపీ కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం విద్యాదీవెన కింద రూ.2,800 కోట్లు, వసతి దీవెన కింద రూ.1,100 కోట్లు స్కాలర్‌షిప్‌తో కలిసి రూ.3,900 కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. దీంతో కళాశాలల్లో విద్యార్థులను తరగతులకు రానివ్వడం లేదని, సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. పేద విద్యార్థులు చదువులు మానుకొని కూలీ పనులు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని చెప్పారు. ప్రపంచ స్థాయిలో ప్రతి విద్యార్థి పోటీపడాలని జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షిస్తుంటే, చంద్రబాబునాయుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాట మాడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు మాటలు నమ్మి ఓట్లు వేసినందుకు తమ పిల్లలకు అన్యాయం జరిగిందంటూ తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారని చెప్పారు. ఫీజు పోరు కార్యక్రమాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, వైసీపీ శ్రేణులు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బలిజ సేవాసమితి క్యాలెండర్ ఆవిష్కరణ

సూళ్లూరుపేట,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



సూళ్లూరుపేట బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవాసమితి 2025 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దంపతులు ఆవిష్కరించారు. ఆదివారం బలిజ సంఘం మండల కన్వీనర్ దొంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ పోలి మునిశేఖర్ మాట్లాడుతూ బలిజ కులస్తులు కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించారని, బలిజ ఉద్యోగులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పట్టణ బలిజ నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి మహిపాల్, భీమన శ్రీధర్, కొట్టె గిరి, తోట రమేష్, శంఖు సురేష్, బలిజ సంఘ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై కత్తితో దాడి ...

నాయుడుపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

నాయుడుపేట పట్టణంలో భార్యపై భర్త కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన ఆదివారం జరిగింది. పోలీసుల సమాచ్చారం మెరకు వివరాలిలా ఉన్నాయి. నాయుడుపేట పట్టణంలోని కుమ్మరివీదిలో సురేష్,లతలు గతకొంత కాలంనుండి నివాసం ఉంటున్నారు. వివాహం నుండి సజావుగా సాగిన వారి కాపురం గతకొంత కాలంనుండి ఇద్దరిమద్య మరస్పర్దలు ఏర్పాడి తరస్సు ఘర్షణ పడుతుండేవారు. అయితే భార్యభర్తల మద్య ఏమిజరిగిందో తెలియదుగాని ఒక్కసారిగా సురేష్ కత్తితో తనభార్యపై దాడిచేసి తీవ్రంగా నరికి గాయపరిచాడు. తీవ్రంగా గాయపడిన లతను స్థానికులు గుర్తించి 108సహాయంతో చికిత్స నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వవైద్యశాలకు తరళించారు. నాయుడుపేట సిఐ బాబి

# గూడూరు డివిజన్

## 7వ తేదీ జరిగే ఎలక్షన్ డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి పల్లిపాటి రవి మాదిగ



బాలాయపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

మండలంలోని పెరిమిడి గ్రామంలో ఎంఎస్‌పి వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి పల్లిపాటి రవి ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ లక్ష డప్పులు, వేల గొంతులు, వాల్ పోస్టర్లను రిలీజ్ చేయడం జరిగింది. మండలం నుంచి ప్రతి మాదిపల్లి నుంచి ఇంటికి ఒకరు చొప్పున తప్పట్లు ఎత్తుకొని ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌కు రావాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి అధ్యక్షుడు కంటిపల్లి మనీ, ఎంఎస్‌పి నాయకులు వెంకటస్వామి, వెంకటరత్నం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్ పోటీల్లో ప్రతిభ చాటిన వరసిద్ధి వినాయక ఇంగ్లీష్ మీడియం స్కూలు విద్యార్థులు



బాలాయపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

అబాకస్, వేదిక్ లెక్కల జోనల్ లెవెల్ పోటీల్లో బాలాయపల్లి వరసిద్ధి వినాయక ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న సిహెచ్ యశ్వికి, నాలుగవ తరగతి చదువుతున్న సిహెచ్ హర్షిత్ సాయి బహుమతులు సాధించారు. సీనియర్ జూనియర్ లెవెల్‌లో వీరు బహుమతులు సాధించారు. నెల్లూరు నేతాజీ పైలట్ స్కూల్‌లో అబాకస్ లెక్కల పోటీలు నిర్వహించారు. కరస్పాండెంట్ వై శంకరమ్మ, ప్రిన్సిపాల్ జయలక్ష్మి, విద్యార్థులను అభినందించారు.

## యథేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలు

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని మన్నారుపోలూరు గ్రామ సమీపంలో జగనన్న కాలనీల వద్ద యథేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ తతంగం గత కొన్నిరోజులుగా జరుగుతున్నప్పటికీ అధికార యంత్రాంగం స్పందించినా ప్రయోజనం లేకుండా ఉంది. ఇటీవల ఈ విషయమై అధికారులు ఈ ప్రాంతానికి వెళ్లి నిషిద్ధ ప్రాంతంలో ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్ తవ్వకాలు చేయరాదంటూ హెచ్చరించారు. అయినప్పటికీ గ్రావెల్ తవ్వకాలు మాత్రం నిరంతరాయంగా కొనసాగుతూనే ఉన్నాయి. జగనన్న కాలనీల వద్ద గతంలో కోట్ల రూపాయలు వ్యయం చేసి లెవలింగ్ చేసి కాలనీలకు వినియోగించే విధంగా ఇళ్ల స్థలాలు సిద్ధం చేశారు. ఇదే స్థలాల్లో ప్రస్తుతం గ్రావెల్ తవ్వకాలు జరుగుతుండటంతో అక్కడ ఉన్న వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తీవ్రమైన చర్యలు తీసుకోకపోతే గ్రావెల్ మాఫియాదారులు మరింత రెచ్చిపోయే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.

## సీతా లక్ష్మమ్మ మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే రామకృష్ణ

వెంకటగిరి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



మాజీ ఏఎంసి చైర్మన్ ఎస్‌టివి ప్రసాద్ నాయుడు తల్లి సీత లక్ష్మమ్మ భౌతి కాయానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివా ళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామ ర్శించి ఓదార్చారు. ఆయన వెంట రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కెవికె ప్రసాద్, నాయుడు, మాజీ ఏఎంసి చైర్మన్ రాజేశ్వర రావు, మాజీ కౌన్సిలర్ విశ్వ నాథం, నాయకులు అంకుల్ ఆనంద్‌లు ఉన్నారు.

# వసంత పంచమితో కాణిపాకంకు పోటెత్తిన భక్తులు

## -సర్వదర్శనానికి నాలుగు గంటల సమయం



కాణిపాకం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిది వినాయక స్వామి ఆలయం ఆదివారం వసంత పంచమి సందర్భంగా భక్తుల రద్దీతో పోటెత్తింది. సాధారణంగా వారంతపు రోజుల్లో అంచనాలకు మించి భక్తుల రద్దీ వుంటోంది. ఈమేరకు ఆదివారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో పాటు వసంత పంచమి సందర్భంగా కాణిపాకం దేవస్థానంలో అక్షరాభ్యసం కార్యక్రమంను నిర్వహించారు. దీనితో తమ పిల్లలకు గణనాధుని చెంత ఓనమాలు దిద్దించడానికి రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు బారీ ఎత్తున తరలివచ్చారు. అక్షరాభ్యాసం అనంతరం భక్తులు స్వామివారి దర్శనానికి రావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది, ఉదయం నుండి రాత్రి వరకు ఆలయంలో రద్దీ కొనసాగింది. ఆలయలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు నాలుగు గంటల వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే భక్తులు వచ్చిన వివిధ రకాల వాహనాలతో కాణిపాకం పరిసరాలు, వాహన పార్కింగ్‌లు పూర్తిగా నిండిపోయాయి. రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

## రథసప్తమి విజయవంతం బాధ్యత మనందరిదీ

### -సమిష్టిగా..ప్రణాళికాబద్ధంగా సేవలు



తిరుమల,ఫిబ్రవరి 2ప్రభాతవార్తప్రతినిధి:

రేపు ఉదయం నుండి రాత్రి వరకు ఏడువాహనాలపై మలయప్పస్వామి భక్తులకు దర్శనమివ్వనుండటంతో మంగళవారం విచ్చేసే అశేషసంఖ్యలో భక్తులకు సేవలందించేందుకు అందరూ సమిష్టిగా, ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని టిటిడి ఈఓ జె.శ్యామలరావు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. ఒకరోజు ఉత్సవాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిదీ అని పిలుపునిచ్చారు. మొత్తం సిబ్బంది, అధికారులు ఉమ్మడి కార్యాచరణతో సేవలందించాలని కోరారు. రథసప్తమి వేడుకల సందర్భంగా విధుల్లో నిమగ్నమయ్యే టిటిడి, పోలీసు, విజిలెన్స్, శ్రీవారిసేవకులుతో ఆస్థానమండపంలో ఆదివారం సమావేశమయ్యారు.

## మంత్రి నారాలోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు

బంగారుపాళ్యం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:





రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు మండల టిడిపి నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆదివారం సాయంత్రం కిడ్నీ డయాలసిస్ కేంద్రం వద్ద మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నినాదాలు చేశారు. గత ఏడాది ఫిబ్రవరి 2వ తేదీ యువగళం పాదయాత్రలో బంగారుపాళ్యంకు విచ్చేసిన నారా లోకేష్ కిడ్నీ డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రూ.5 కోట్లు విలువైన కిడ్నీ డయాలసిస్ కేంద్రంను బంగారుపాళ్యంకు మంజూరు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఈ డయాలసిస్ కేంద్రంను మంత్రి నారా లోకేష్ ప్రారంభించి కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఎంతో ఉపయోగపడేవిధంగా చేశారని గుర్తు చేశారు. మండల పరిధిలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ కోసం దూర ప్రాంతాలకు వెళ్ళేవారని, బంగారుపాళ్యంలోనే కేంద్రం ఏర్పాటు కావడంతో ఎంతో సౌకర్యంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఎన్‌పి జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి జనార్ధన్‌గౌడ్, నాయకులు కమల నాథరెడ్డి, లోకనాధనాయుడు, రమేష్, గిరిబాబు, సురేంద్రనాయుడు, రాజేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లబూదుగూరులో ఘనంగా ఎడ్ల పందేలు



ఎడ్ల పందేలను తిలకిస్తున్న జనం

శాంతిపురం, ఫిబ్రవరి2 ప్రభాతవార్త

మండలంలోని రాళ్లబూదుగూరు గ్రామంలో ఆదివారం పెద్ద ఎత్తున ఎడ్ల పందేలను నిర్వాహకులు జరిపారు. పోటీల్లో పాల్గొనే ఎడ్లకు బహుమతులు ప్రకటించడంతో వివిధ ప్రాంతాలనుంచి ఎడ్లను పెద్ద ఎత్తున తీసుకువచ్చిన వారు ఎడ్లను పరుగులెత్తించారు. పలువురికి స్వల్పగాయాలయ్యాయి. అనంతరం గెలిచిన ఎడ్లకు నిర్వాహకులు బహుమతులు అందించారు.

## దేవుని సేవకు అల్లంతదూరం నుండి

### -యుకె నుండి భక్తురాలు శ్రీవారి సేవకు



తిరుమల,ఫిబ్రవరి 2ప్రభాతవార్తప్రతినిధి:

దేవునిపట్ల విశ్వాసం, తిరుమలలో సేవచేసే భాగ్యం కలగడంతో ఖండాంతరాలు దాటి తిరుమలకు వచ్చిన ఓ మహిళ భక్తురాలి సేవను టిటిడి అధికారులు అభినందించారు. యుకె భక్తురాలు రీతూ వక్కలంకను ఆదివారం టిటిడి ఈఓ శ్యామలరావు,అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,జెఈఓ వీరబ్రహ్మం, సిపిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి శ్రీవారిసేవకుల సమావేశంలో అభినందించారు.

## భక్తులతో మర్యాదపూర్వకంగా నడచుకోవాలి : ఏకాంబరం

### -కొండనిండిన భక్తజనం



బోయకొండ(చౌడేపల్లి), ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయానికి తరలివచ్చే భక్తులతో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని ఆలయ ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం సిబ్బందికి సూచించారు. ఆదివారం కొండదినం కావడంతో ఆయన క్యూలైన్లను పర్యవేక్షించారు. భక్తుల మౌళిక వసతులను పరిశీలించి వారిని అడిగి తెలుసు కొన్నారు. ఉదయాన్నే అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణ గావించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలైన్లన్నీ భక్తులతో కిటకిటలాడాయి. మూలస్థాన అమ్మవారి ఆలయంలో మరిన్ని సేవలు కల్పించారు. ఆలయ అధికార, అర్చక, సిబ్బంది యాత్రీకులకు వసతులను సమకూర్చారు.

## అబకలదొడ్డిలో ఆలయ మాన్యాలు శివ..శివా !!

### - పట్టించుకుని అధికార యంత్రాంగం !!

శాంతిపురం, ఫిబ్రవరి2 ప్రభాతవార్త

మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న అబకలదొడ్డి పంచాయతీలో దేవుడి భూములకే కొంతమంది నాయకులు శఠగోపం పెడుతున్నారు. అయితే భూముల్ని పరిరక్షించాల్సిన అధికార యంత్రాంగా మాత్రం పట్టించుకోవడం లేదని జనం పేర్కొంటున్నారు. దేవుడి భూములకే రక్షణ లేదంటే ఇక సామాన్య ప్రజల భూముల సంగతేంటని ప్రశ్నిస్తున్నారు. వివరాల్లోకి వెళితే .. దొంకుమానిపల్లి రెవెన్యూ పరిధిలో వచ్చే అబకలదొడ్డి గ్రామంలో శివాలయం ఉంది. ఈ ఆలయానికి అనాదిగా మాన్యాలు ఉన్నాయి. అయితే ఈ విలువైన భూములపై కొంతమంది నేతల కన్నుపడింది. ఇంకేముంది ఆలయ భూములను కబ్జా చేసేశారు. ప్రస్తుతం భవనాలు సైతం నిర్మిస్తున్నారు. విద్యుత్ సర్వీసులు లేకుండానే యధేచ్ఛగా అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు సైతం ఇచ్చుకుంటున్నారు. అయితే ఆలయ భూములను అధికారులు, అధికార పార్టీ నేతలు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ భూకబ్జాలకు పాల్పడిన వారితో లోపాయికారి ఒప్పందాలు ఏమైనా జరిగాయా అనేవి ఆ శివుడికే ఎరుక. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలోని ఆలయ మాన్యాలను పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## టిటిడి ఎక్స్‌అఫిషియోసభ్యుడుగా రామచంద్రమోహన్

తిరుమల,ఫిబ్రవరి 2ప్రభాతవార్తప్రతినిధి:



రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ కె.రామ చంద్ర మోహన్ టిటిడి బోర్డులో ఎక్స్‌అఫిషియో సభ్యుడుగా ఆదివారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు.

## ఇన్‌ఛార్జి ఆర్టీసి డిఎంగా మునిచంద్రయ్య



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి ఆర్టీసి ఇన్‌ఛార్జి డిపో మేనేజర్‌గా టి.మునిచంద్రయ్య పదవీబాధ్యతలు స్వీకరించారు. శ్రీకాళహస్తి డిపో సిబ్బంది యూనియన్ నాయకులు ట్రాఫిక్ సూపర్‌వైజర్లు, గ్యారేజీ సూపర్‌వైజర్లు, కార్యాలయ సిబ్బంది డిపో మేనేజర్‌కు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసి సంక్షేమం కోసం అందరు కలసికట్టుగా పనిచేసి డిపోను లాభాలబాటలో తీసుకువస్తారని ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.

ఆర్టీసి ఇన్‌ఛార్జి డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మునిచంద్రయ్య

## శివయ్య సేవలో దేవాదాయశాఖ కమిషనర్ పూజలు

### పట్టు వస్త్రాల బహూకరణ

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ కుటుంబ సభ్యులతో శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకొని సేవల్లో పాల్గొన్నారు. ఆదివారం కమిషనర్ కుటుంబసభ్యులతో రాగా ఆయనకు ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి, డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డిల సారథ్యంలో దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయం తరపున కవమిషనర్ దంపతులకు ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి పట్టు వస్త్రాలను స్వామి అమ్మవార్ల చిత్రపటాలను, తీర్థ ప్రసాదాలను అందించారు. ఏర్పాట్లును డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి, ప్రోటోకాల్ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, ఎఇఓ లోకేష్‌రెడ్డి, పిఆర్‌ఓ రవి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సుందర్శనం నాయుడు పర్యవేక్షించారు.

# నెప్పాళ్ల మండపాన్ని నిర్మించరా?

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన అతి పురాతనమైన నెప్పాళ్ళ మండపాన్ని మరమ్మత్తుల పేర తొలగించి పదేళ్ళు గడుస్తున్నా దేవస్థానం పట్టించుకోవటం లేదని బిజెపి పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్‌బాబు ధ్వజమెత్తారు. బిక్షాల గాలిగోపురం పక్కనే తేరువీధికి ఎదురుగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అమ్మవారిని ప్రతిష్టించి అలంకరించటం ఆనవాయితిగా ఉండేదన్నారు. అలాగే ఈ మండపం నుంచే దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని రథంలో ప్రతిష్టించి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఊరేగింపు ప్రారంభించే వారని రమేష్‌బాబు వివరించారు. ఈ మేరకు ఆదివారం హిందూధార్మిక పరిషత్ సభ్యులు ఈ ప్రదేశాలను పరిశీలించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంను పరిపాలించిన గత పాలకులు పురాతనమైన మండపాలను,ఆలయాలను పునర్నించారు. అభినందనీయమే కానీ అతి పురాతనమైన పదేళ్ళ క్రితం పడగొట్టిన నెప్పాళ్ళ మండపాన్ని గురించి పట్టించుకోక పోవటం బాధకరమని పరిషత్ కన్వీనర్ రమేష్‌బాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. ప్రస్తుత పాలకులు కొత్త కట్టడాలతో పాటు రోడ్ల నిర్మాణాలను శాశ్వత ఏర్పాట్లును చేస్తున్నారు. కానీ నెప్పాళ్ళ మండపాన్ని గురించి పట్టించుకోక పోవటం బాధాకరమన్నారు. వచ్చే ఏడాది అయినా రాతికట్టడమైన నెప్పాళ్ల మ ండపాన్ని నిర్మించి అందులో నుంచి అమ్మవారిని రథోత్సవానికి ప్రారంభించేందుకు సన్నాహాలు చేయాలని కోరారు. అభివృద్దికి సంబంధించి శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి దృష్టికి తెస్తే ఆచరించటం అభినందనీయమే. కానీ అధికారులు ఈ మండపాన్ని గురించి పట్టించుకోక పోవటం శోచనీయం.